విద్యతోపాటు క్రీడలు అవసరం: జేసీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ రెండు నుంచి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం విద్యార్థులకు సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, అందరూ దీనికి సహకరించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వివిధ రంగాలకు సంబంధించిన ప్రముఖులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ ఎన్.రాజశేఖర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులను మరింతగా క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందనన్నారు. పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా తాము ఈ కార్యక్రమానికి అన్ని విధాలా సహకరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో గ్రానైట్ నుంచి విఠల్ రెడ్డి రూ.లక్ష, ఇంద్ర రెడ్డి రూ.25 వేలు, గుణశేఖర్ రూ.15 వేలు, శివయ్య రూ.5 వేలు జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు.

వెంకటగిరికి 'వరాలు'

పోలేరమ్మ జాతరకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- ఆళ్తూర్‌పాడు ప్రాజెక్టుకు రూ.530 కోట్లు
- వెంకటగిరి ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.20 కోట్లు
- నేతన్నలకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి హామీ
- అట్టహాసంగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, వెంకటగిరి

చేనేతకు ప్రపంచ గుర్తింపు తెచ్చింది వెంకటగిరి.. ఆ ఊరికి సిఎం జగన్మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించారు. తిరుపతి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి ఇన్‌ఛార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి కోరిక మేరకు వెంకటగిరికి సిఎం విచ్చేసి నీటి ప్రాజెక్టులకు నిధులు ప్రకటించారు. అళ్తూరుపాడు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.530 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. అలాగే వెంకటగిరి ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.20 కోట్లు ఇస్తానని ప్రకటించారు. నేతన్నలకు కమ్యూనిటీ హాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి 50 లక్షలు కేటాయిస్తూ సిసి రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ, నేతన్న నేస్తం కార్యక్రమాలు వెంకటగిరిలో అట్టహాసంగా జరిగాయి.

శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో 'నేతన్న నేస్తం' నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంకటగిరి బహిరంగ సభలో పాల్గొని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. పట్నం రమేష్ నేతన్న కుటుంబంతో కలిసి మగ్గం నేశారు. తరువాత నేతన్నలతో గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాలర్పించారు. కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ నేతన్న నేస్తం 5 వ విడత శ్రీకార కార్యక్రమానికి వెంకటగిరి కి రావడం సతోషంగా వుందని అన్నారు. నేతన్న నేస్తం పథకంతో ప్రతి ఏటా రూ.24 వేలు అర్హత గల కుటుంబాలకు అందుతుండటంతో చేనేత రంగం పుంజుకున్నదని అన్నారు. వెంకటగిరి నేతన్నలు దాదాపు 10 మంది రాష్ట్రపతి అవార్డులు అందుకున్న వారు వున్నారని అన్నారు.

తిరుపతి జిల్లాలో చేనేత, జౌళి శాఖ సంబంధించి సుమారు 4250 మంది మగ్గము కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని ప్రత్యక్షంగా పరోక్షంగా 15475 మంది జీవనం సాగిస్తున్నారని అన్నారు. తిరుపతి జిల్లాలో వెంకటగిరి కాటన్, సిల్క్, జరీ చీరలు , శ్రీకాళహస్తి చేనేత, కలంకారి ఉత్పత్తులు , నారాయణవనం చీరలు, చెన్నూర్ కాటన్ చీరలు రాష్ట్రంలోనే కాక దేశ విదేశాలలోనూ ప్రఖ్యాతి చెందింది అన్నారు. చేనేత పరిశ్రమ నందు శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం కొరకు పదవ తరగతి పాసయిన వారికి చేనేతపై ఆసక్తి కల్గిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో వెంకటగిరి పట్టణములో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో మూడు సంవత్సరముల డిప్లమా కోర్సులతో నైపుణ్యం కలిగిస్తున్నామన్నారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 24వేలు ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాలోకి నేడు జమ చేశామన్నారు. సుమారు రూ. 41.3 కోట్లు నేతన్నలకు ఆర్థికసాయం అందడంతో చేనేత రంగం పుంజుకుంది అన్నారు. వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 'మీరు నిజం - మీ మాట నిజం మీనాన్న వైఎస్ఆర్ ప్రజాసేవ చూసాం, ఇపుడు కనిపించే దైవంగా మీరు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు అమలు చేసి ప్రస్తుతం కనిపించే దైవంగా అందరికీ కనిపిస్తున్నారు' అని అన్నారు. ఆళ్తూరు పాడు ప్రాజెక్టుకు అనుమతులు , పోలేరమ్మ జాతర ను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని తదితరాలు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, గుడివాడ అమర్నాథ్, తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎంఎల్‌సిలు పోతుల సునీత, కల్యాణ్ చక్రవర్తి, పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎంఎల్‌ఎ అనీల్‌కుమార్ యాదవ్, ఎంఎల్ఎలు సంజీవయ్య, ఆదిమూలం, వరప్రసాద్, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, నెల్లూరు జడ్‌పి ఛైర్‌పర్సన్ అరుణమ్మ, మున్సిపల్ ఛైర్మన్ ధరణి పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదవ విడత వైయస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం, వీడ్కోలు పలికిన వారిలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, టిటిడి బోర్డ్ మెంబర్ పొకల అశోక్ కుమార్ ఉన్నారు.

నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

నేతన్నలతో కలిసి నేత నేస్తున్న సిఎం జగన్

రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం

సభకు హాజరైన జనం

ప్రతిపక్షాల గొంతునొక్కడం సరికాదు: సిపిఎం

వెంకటగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సభ సందర్భంగా సిపిఎం నాయకులు వెంకటగిరి పట్టణ కార్యదర్శి వడ్డిపల్లి చంగయ్య తదితర వామపక్ష, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఓ ప్రకటనలో ఖండించారు. ప్రతిపక్షాల వామపక్షాల గొంతు నొక్కి నియంతగా పేరు తెచ్చుకోవడం ముఖ్యమంత్రికి తగదని పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తేవడానికి ప్రయత్నించిన వారిని తెల్లవారుజాము నుండి గహ నిర్బంధం చేయడం శోచనీయమన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ అప్రజాస్వామిక చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలిపారు.

గృహ నిర్బంధంలో సిపిఎం నాయకులు చెంగయ్య

జిల్లాలో 194 మంది

చేనేతలకు లబ్ధి

నేతన్న నేస్తం మెగా చెక్కును పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చేనేత రంగాల వారికి ఆపన్న హస్తం వైఎస్సార్ నేతన్న నేస్తం అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి నుండి వరుసగా ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి, అర్హులైన సొంత మగ్గం కలిగిన చేనేత కుటుంబానికి రూ.24 వేలు ఆర్థిక లబ్ధి చేకూర్చారు. జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, సంబంధింత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా రూ.24 వేలు ముఖ్యమంత్రి కంప్యూటరు బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేశారన్నారు. వరుసగా ఐదో విడత ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తరతరాలుగా చేనేత వత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారికి ఈ పథకం ఎంతో ఊతమిస్తుందన్నారు. వరుసగా ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం క్రింద జిల్లాలోని 194 మంది చేనేత లబ్ధిదారులకు రూ. 0.46 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. చేనేత వద్ధాప్య పింఛన్ క్రింద జిల్లాలోని 3,256 మంది చేనేత కార్మికులకు ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ.2,750 చొప్పున అందించడం జరుగుతున్నదన్నారు. ముద్ర యోజన పథకం క్రింద చేనేత కార్మికులకు రూ.25,000 లు సబ్సిడీ కలిగిన రుణాలను వివిధ బ్యాంక్ ల ద్వారా మంజూరు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా 2022-23 సం.లో 53 మంది చేనేత కార్మికులకు రూ.26.50 లక్షలు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ మాసం వరకు 23 మందికి రూ.11.50 లక్షలు ఋణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో పెనుమూరులో 100 మందితో క్లస్టర్ మంజూరైందని, ఈ క్లస్టర్ కు ఒక కోటి రూపాయలు మంజూరై మొదటి విడతాగా రూ.37.25 లక్షలు విడుదల కావడం జరిగిందన్నారు. ఈ క్లస్టర్ నందు 50 మంది లబ్ధిదారులకు ఫ్రేమ్లూమ్ లు మంజూరు కాబడినవని, మరో 12 మందికి వ్యక్తిగత షెడ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నవని తెలిపారు. అర్హత కలిగి ఎవరికైనా ఈ పథకం అందనట్లైతే అటువంటి వారు సంబంధిత శాఖ కార్యాలయంలో లేదా స్పందన ద్వారా తెలియజేసిన యెడల మరో విడత ఈ ఏడాది డిసెంబర్ లో ఈ పథకం అమలులో భాగంగా వారికి లబ్ధి చేకూరేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ జోనల్ ఛైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ ఛైర్మన్ భారతి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి వెంకటేశ్వర్లు, క్లస్టర్ డెవలప్‌మెంట్ అధికారి రవి శంకర్, చేనేత నాయకులు వాసు, పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి

చిత్తూరు జిల్లాలో మామిడి విస్తీర్ణం ఏడాదికే ఏడాది పెరుగుతోంది, అయితే మామిడి గుజ్జు పరిశ్రమలు విస్తీర్ణం పెరిగినంతగా పెరగడం లేదు. అందువల్ల మార్కెటింగ్ విషయంలో కొంత ఇబ్బందులు రావడం జరుగుతుంది. కాబట్టి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడం అన్ని విధాలా శ్రేష్ఠంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. చిత్తూరులోని మ్యాంగో భవన్‌లో శుక్రవారం మామిడికి ప్రత్యామ్నాయ పంటల గురించి జిల్లాలోని రైతులకు అవగాహన సదస్సును ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల స్పందనకు 46 అర్జీలు

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడవ శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా నేడు ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి 46 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ ఎన్.రాజశేఖర్, జడ్పి సిఇఒ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా అందిన అర్జీల పై సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా డిఆర్ఒ, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

విధులపై శ్రద్ధ పెట్టాలి

ఐసిడిఎస్ అధికారులు వారి విధుల పట్ల శ్రద్ధ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లుతో ఎన్‌సిడిసిడి సర్వే 0-5 మధ్య పిల్లల జనన ధవీకరణ పత్రాల మంజూరు, ఆధార్ నమోదు, ఐసీడీఎస్ సిడిపిఒలు సూపర్ వైజర్లకు సంబంధించిన సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, ఐసిడిఎస్ పీడీ నాగ శైలజా, టీకాల అధికారి రవిరాజు, మలేరియా అధికారి శ్రీనివాసులు, డిపిఎంఒ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఛైర్మన్‌గా జంగా కృష్ణమూర్తి?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎన్నికల వేళ 'బీసీ'లకు జగన్ సర్కార్ పెద్దపీట వేస్తోందన్న చర్చ నడుస్తోంది. ఇందులో భాగంగానే టిటిడి ఛైర్మన్ పదవిని ఈసారి జంగా క్రిష్ణమూర్తికి ఇస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టిటిడి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి కొనసాగుతున్నారు. మొదటి విడత పదవీకాలం ముగిసిన తరువాత రెండోసారీ ఆయనే కొనసాగుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో త్వరలోనే సమీక్ష చేయనున్నట్లు తెలుస్తోంది. వైవి సుబ్బారెడ్డి స్థానంలో బీసీల్లో పట్టున్న, బీసీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. టిటిడి బోర్డు నియామకంపై సమీక్ష అనంతరం జగన్ తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ప్రస్తుత బోర్డుకు ఆగస్టు 12న కాలపరిమితి ముగియనుంది.

జగన్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన జంగా కృష్ణమూర్తి 1999, 2004లో కాంగ్రెస్ తరపున గురజాల ఎంఎల్ఎగా పనిచేశారు. తరువాత టిడిపిలో కొంతకాలం ఉండి 2014 ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. తరువాత ఎంఎల్‌ఎ అయ్యారు. బీసీ సామాజికవర్గాల్లో జంగాకు పట్టుంది. రాబోయే ఎన్నికల్లో మొత్తం బీసీ సామాజికవర్గాన్ని వైసిపి వైపుకు లాగేయాలన్నది జగన్ ప్లాన్. అందుకే బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఎన్ని పదవులు బీసీలకు ఇచ్చినా, టిటిడి ఛైర్మన్ పదవి అనేది ఓ రేంజిలో ప్రభావం ఉంటుంది. అందుకే ఛైర్మన్ పదవి జంగాకు ఇవ్వడం ద్వారా బీసీలకు తాను ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాననే విషయాన్ని చాటి చెప్పాలన్నది జగన్ వ్యూహం.

పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లించండి

డిపిఒ కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో దాదాపు 697 గ్రామపంచాయతీలలో 1890 మంది హరిత రాయబారులు, పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని, మీరు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్నారని టీడీపీ నాయకులు శుక్రవారం పేర్కొన్నారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ వీళ్ల గ్రామాన్ని పరిశుభ్రం చేయడంతోనే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని, పరిసరాలన్నీ వీరు పరిశుభ్రం చేస్తేనే గ్రామం పచ్చగా ఉంటుందని తెలిపారు. అటువంటి వీరికి జీతాలు చెల్లించి దాదాపు 6 నెలల పైన కావస్తున్నదని తెలిపారు. నెలలుగా జీతాలు లేక వీళ్ళ కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని, గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టేటువంటి వీరికి కనీసం అయినటువంటి వసతులు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే, లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని డబ్బా కొడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి జీతం బకాయిలు చెల్లించాలని తెలుగుదేశం పార్టీ నాయకుల్ను గ్రామపంచాయతీ అధికారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టిడిపి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్, మండల ఎస్సీ సెల్ నాయకులు గోవింద్, కంద స్వామి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలో టెలిఫోన్ కాలనీలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడంలో భాగంగా అందరికీ అందుబాటులో ఉండేలా పట్టణ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. సాధారణ జబ్బులకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఇక్కడే అంబులెన్స్ సౌకర్యం అందుబాటులోకి తెస్తామని చెప్పారు. నగరపాలకలోని 31, 32వ వార్డు పరిధిలో పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. రాంనగర్ కాలనీలో రూ.13.2 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, వినాయక స్వామి గుడి వద్ద రూ.11.50 లక్షలు సాధారణ నిధులు, రూ.4.80 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డులను, 31వ వార్డు పరిధిలో రూ.50.65 నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో ప్రభావతి దేవి, చుడా ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పూర్ణచంద్రరావు, సయ్యద్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంఘాల్లో ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వయం సహాయక సంఘాల్లో ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని చిత్తూరు డిఆర్‌డిఎ పిడి తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో సీసీలు, ఇతర డిఆర్‌డిఎ అధికారులతో ఆర్థిక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల జీవనోపాదులు మెరుగుపరుచుకునే విధంగా క్షేత్రస్థాయిలో ప్రణాళిక ఉండాలన్నారు. కేవలం రుణాల పంపిణీకి పరిమితం కాకుండా వాటి ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అందే విధంగా ఉండాలన్నారు. తద్వారా రుణాల రికవరీతో పాటు స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా సీసీలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ విధంగా చర్యలు చేపడితే గ్రామస్థాయి మండల స్థాయి వివోలో ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా సంఘాలకు ఆర్థిక లావాదేవీల పై సంపూర్ణ అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి సంఘంలోని ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా కొనసాగాలన్నారు. మండల స్థాయి సిబ్బంది ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జీవనోపాదుల పెంపు, అంతర్గత నిధులు, పొదుపులు పెంచుకోవడం, వివోలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఆడిట్ వ్యవహారాలు, తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఏపీఎంలు వెంకటేష్, మధు, సీసీలు, ఇతర డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటోరైటప్: సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి తులసి

వీఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వీఆర్‌ఏల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయాల ఎదుట దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. తవనంపల్లి, బంగారుపాళ్యంలో జరిగిన దీక్షలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య, వీఆర్ఏ జిల్లా అధ్యక్షులు టి.కోదండలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ కోర్కెలను అంగీకరించాలని కోరారు. లేకుంటే జిల్లా కలెక్టరేట్ ఎదుట రెండు రోజులు దీక్షలు చేసి ఛలో విజయవాడకు పిలుపునిస్తామని చెప్పారు. చిత్తూరులో ఈ దీక్షా శిబిరాన్ని వీఆర్ఓ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీరెడ్డి, జిల్లాఅధ్యక్షుడు మార్కొండ, ప్రధాన కార్యదర్శిలు సందర్శించి విఆర్ఎల కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలని కోరారు. పోరాటానికి తమ సంఘం మద్దతు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలపై జెసికి వినతి

జెసికి వినతి పత్రం అందిస్తున్న ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉద్యోగుల సమస్యలపై మూడవ శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఏపీఎన్జీవోస్ సంఘం, చిత్తూరు తరపున వినతిపత్రం కలెక్టర్ కార్యాలయంలో జేసీకి శుక్రవారం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ నిధి నుండి వెంటనే లోన్స్ మంజూరు చేయాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని, సీఎంసీ, చీలపల్లి నందు హెల్త్ కార్డ్ పై వైద్యం చేయాలని తదితర డిమాండ్లు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.వి. రాఘవులు, కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షులు బాల సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి మహేష్, రమేష్, మురుగేసన్ పాల్గొన్నారు.

పట్టు సాగులో రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళపల్లి, వెదురు కుప్పం రైతు భరోసా కేంద్రాల్లో పట్టు పరిశ్రమ శాఖ సహాయక సంచాలకులు మోహన్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ పట్టుబడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ రైతులకు మల్బరీ పంట సాగు, పట్టుపురుగుల పెంపకం, పంట దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలు తెలియజేశారు. పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు, పంట నాటడానికి ఎకరాకు రూ.18,750, షెడ్ నిర్మాణానికి 20X35 అడుగులకు రూ.2,25,000, 20X50 రూ.3 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఆసక్తి కలిగిన రైతులు ఆర్బీకేలోని సెరికల్చర్ సహాయకులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సి వనిత, ఏఎస్ఓ గణేష్, టి.ఎ జయచంద్ర, సెరికల్చర్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, శరవణ, హేమాద్రి, రైతులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న లతాబాలాజీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: టీటీడీ ఆధ్వర్యంలో దళితవాడలో ఆలయాల నిర్మాణం విశేషమని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లతాబాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మిట్టదళితవాడలో వినాయకస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రతి గ్రామానికి హిందూ ఆలయాలు ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి చొరవతో మండలంలో 28 ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, వైఎస్ నాయకులు చందురాజు, ధనరాజ్, కుమార్, రాజు పాల్గొన్నారు.

'టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ'

ఎన్నారై తెలుగుదేశం పార్టీ అభిమానులతో గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి-నగరి: తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ శుక్రవారం అన్నారు. అమెరికాలోని డల్లాస్ నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ-డల్లాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం అభిమానుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టి.డి.జనార్ధన్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్, ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు కోమటి జయరామ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. వారిని ఆదుకోవడానికి, వారి కష్టాలు తీర్చడానికి, చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నారై తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి వితరణ

ప్రజాశక్తి-గంగవరం: స్థానిక మేలుమాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 122 మంది విద్యార్థులకు రూ.7,500 విలువచేసే జామెట్రీ బాక్స్‌లను విశ్రాంత ఉద్యోగి బాలసుబ్రమణ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని, ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు గురు రాజారావు, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు పంచాయతీ సామాదిపల్లె హరిజనవాడకు చెందిన పద్మావతి అనారోగ్యానికి గురై రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నిధుల నుండి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శుక్రవారం అందజేశారు. పద్మావతి భర్త భాస్కర్ వైసీపీలో చురుకైన నాయకుడిగా ఉండేవారు. ఇటీవల ఆయన మరణించడంతో ఇంటి నిర్వాహణకి ఆర్థిక సహాయం అందజేయాలని కోరగా నిధులు అందజేసినట్లు ఎఎంసి మాజీ ఛైర్మన్ అమాస మోహన్, నాగేశ్వరరావు తెలిపారు.

26న టెలికాలర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్, కాల్‌మెన్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న టెలికాలర్ ఉద్యోగాలకు ఈనెల 26న ఇంటర్వ్యూ నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఇంటర్, డిగ్రీ, డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. జీతం నెలకు రూ.13 నుంచి 15 వేల వరకు, ఉచిత వసతి సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఆసక్తి వున్న వారు ఈ నెల26 వ తేదీ జరగనున్న ఇంటర్వ్యూకి హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు జవహర్ నాలెడ్జ్ సెంటర్ అధికారులను కలవాలన్నారు.

దళితులపై దాడులు అన్యాయం

ప్రజాశక్తి-పుంగనూరు: దళితులు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా పోలీసు వ్యవస్థ నిద్రమత్తులో ఉందని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ఆర్ అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బి నరసింహులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో జరిగిన గిరిజన యువకుడు నవీన్ పైన దాడి విషయమై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నేత మునీంద్రా నాయక్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల రాజా, శ్రీనివాసులు, దళిత గిరిజన సంఘ నాయకులు రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అదనంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

బస్సుకు వేలాడుతూ ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-నగరి: కనకమ్మ సత్రం బస్ రూట్‌లో అదనంగా బస్సు సౌకర్యం లేకపోవడంతో నగరి నుంచి విద్యార్థులు, ప్రజలు కనకమ్మ సత్రానికి వేలాడుతూ వెళ్తున్నారు. ఇలా వేలాడుతూ వెళుతుండటంతో విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, ఆర్టీసీ అధికారులు స్పందించి నగరి-కనకమ్మ సత్రం బస్ రూట్‌లో మరో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎరువుల నిర్వహణపై డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో ప్రధానంగా సాగు అయ్యే మామిడి పంటకు సంబంధించి కోత దశ పూర్తి అయిందని రానున్న కాలంలో యాజమాన్య పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేటట్లు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఛైర్మన్ పి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ వ్యవసాయ సలహా మండలి సమావేశాలను ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మద్దతు ధరలు, ఎరువుల నిల్వలకు సంబంధించి ఖచ్చితమైన సమాచారం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇస్తామని ఆయన తెలిపారు. చిరుధాన్యాలకు సాగు కుసంబంధించిన జిల్లా పరిషత్ కోటి రూపాయలు కేటాయించడం జరిగిందని ఇందులో చిత్తూరు జిల్లాకు 40 లక్షల రూపాయలు ఇస్తున్నారని మరికొన్ని చిరుధాన్యాలకు సంబంధించిన షాపులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, ఉద్యానవన శాఖ డిడి మధు సూదన్ రెడ్డి, ఎస్ఈ ఇరిగేషన్ విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మురళీకష్ణ, జిల్లా సెరికల్చర్ అధికారి శోభారాణి, సభ్యులు సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సప్త కన్నికలమ్మ ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ప్రముఖ శక్తివంతమైన దొడ్డిపల్లిలోని సప్త కన్నికలమ్మ దేవాలయంలో శుక్రవారం నూతన పాలక వండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఛైర్మన్‌గా కుమార వేలు, కమిటీ మెంబర్లుగా రుద్ర మూర్తి, మాధవన్, లీలావతి, హంస, భారతి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ దినదినాభివద్ధి చెందుతున్న శక్తివంతమైన సప్త కన్నికలమ్మ దేవాలయంలో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం అన్నారు. అటువంటి దేవాలయానికి సీఎం జగన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారన్నారు. ఆలయ ఈవో తిమ్మారెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఆలయాన్ని మరింతగా అభివద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన పాలకమండలిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో తిమ్మారెడ్డి నూతన పాలకమండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

శ్మశానంలో షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

షెడ్డు నిర్మాణ పనులు చేయిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధి కుశస్థలి నదిని ఆనుకొని ఉన్న శ్మశానానికి జనాభాకు తగిన రీతిన స్థలం లేకపోవడం, ఈ ప్రాంతానికి దహనానికి సరిపడా కొయ్యలు, ఇతర దహనసామగ్రి తెప్పించుకోవడం కష్టతరం కావడంతో దహన క్రియల సమయంలో స్థానికులకు పలు సమస్యలు ఎదురవుతోంది. ఈ సమస్య దశాబ్దాల తరబడి ఉన్నా నాయకులు సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదు. ప్రస్తుతం మంత్రి ఆర్కేరోజా ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపారు. శ్మశానంతో క్రిమేషన్ షెడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.1.20 కోట్లు మంజూరు చేయించారు. తొలివిడతగా రూ.35 లక్షలు విడుదల చేయించి షెడ్డు నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. దీంతో క్రిమేషన్ షెడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీఈ నరేష్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. అత్యాధునిక పద్ధతిలో ఎల్‌పీజీ గ్యాస్ ద్వారా క్రిమేషన్ చేసే షెడ్డు నిర్మిస్తున్నామన్నారు. దీంతో కొన్ని దశాబ్దాలుగా స్థానికులకు దహనక్రియల సందర్భంగా ఎదురైన సమస్య పరిష్కారమౌతుందన్నారు.

మండల రాజకీయ పార్టీ అధ్యక్షులతో సమావేశం

మండల రాజకీయ పార్టీ అధ్యక్షులతో మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల రాజకీయ పార్టీ అధ్యక్షులతో శుక్రవారం తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో నాగరాజు సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 21 నుండి ఆగస్టు 21వ తేదీ వరకు ఓటర్ లిస్టులో డోర్ టు డోర్ సర్వే చేసి సవరణలు, చేర్పులు మార్పులు, తొలగింపులు చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారని, దీనికి రూరల్ లెవెల్ ఏజెంట్లు, బిఎల్‌వోలు మాత్రమే హాజరుకావాలని, వాలంటీర్లు సర్వేలో పాల్గొనకూడదని తెలిపారు. సర్వేలో అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు విధిగా పాల్గొనాలని, ఏదేని తొలగింపులు, చేర్పులు, సవరణలు ఉన్నచో బిఎల్ఓ యాప్ నందు అప్లోడ్ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సేలం రామ్మూర్తి, వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ రాయల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు.

430 మందికి రేషన్ సరుకులు బ్రేక్

తూగుండ్రం సచివాలయం రేషన్ కార్డులతో వేచి చూస్తున్న

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తేదీ క్లోజ్ అయిపోవడంతో 430 మందికి రేషన్ సరుకులు అందకుండా బ్రేక్ పడింది. ఈవిషయం తెలుసుకుని జాయింట్ కలెక్టర్‌కు సమస్యను తెలిపి శుక్రవారం తహశీల్దార్ ఇన్బనాథన్ స్పెషల్ పర్మిషన్ తీసుకుని కార్డు దారులకు సరుకులను అందేలా కృషి చేశారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం రేషన్ షాపులో మొత్తం 600 మంది రేషన్ కార్డు దారులు ఉన్నారు. యండీయు వాహనదారుడు ఆ పంచాయతీ లోనే మరొక రేషన్ షాపు పరిధిలో సరుకులను సరఫరా చేసేసి , కొన్ని రోజుల క్రితం ఆ వాహనాన్ని గంగాధర నెల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో వదిలేసారని సమాచారం. తూగుండ్రం రేషన్ షాపులో 600మందికి గాను 170మందికి మాత్రమే డీలర్ సరుకులను అందజేశారు. ఎండియు వాహన దారుడు ఆ రేషన్ షాపు పరిధిలో ఇతర గ్రామాలకు వెళ్ళనందున ఇంకా 430 మంది కార్డు దారులు డేట్ క్లోజ్ అయిపోనందున సరుకులను తీసుకోలేక పోయారని తెలిసింది. శుక్రవారం ఉదయం పలువురు మహిళలు రేషన్ సరుకులు కోసం తూగుండ్రం సచివాలయం వద్ద కూర్చోవటం వల్ల సచివాలయం సుమారు మూడు గంటలుగా తెరవనీయకుండా అడ్డుగా కూర్చుని ఉండిపోయారు. ఈవిషయంగా తహసీల్దార్ ఇన్బనాధన్ కు తెలపగా జేసీ కి సమాచారం ఇచ్చామని మిషన్లో కార్డు దారులు బయోమెట్రిక్ వేసి తీసుకోవడానికి పర్మిషన్ కోరినట్లు చెప్పారు. తూగుండ్రం రేషన్ షాపులో కార్డు దారులకు స్పెషల్ పర్మిషన్ రావడంతో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంను తహసీల్దార్ ఇన్బనాధన్ వెంటనే స్పందించి ,కార్డు దారులకు సరుకులను అందేలా తహసీల్దార్ కషి చేశారు. ఈరోజు రాత్రి లోపు కార్డు దారులందరికి సరుకులను పూర్తి గా అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

వీఆర్ఏలకు కనీస వేతనం చెల్లించాలి: ఐద్వా

వీఆర్ఏలకు మద్ధతు తెలియజేస్తున్న భువనేశ్వరి

ప్రజాశక్తి-వి.కోట: వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని గత రెండు రోజులుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు నిర్వహిస్తున్న నిరసనకు శుక్రవారం ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, సిఐటియు నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఐద్వా కో కన్వీనర్ జీవిత, సిఐటియు నేతలు అనిత, శ్యామల పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం పొందిన ఉపాధ్యాయులతో తోటి సిబ్బంది

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని గుండ్ల కట్ట మంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బేరినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని, స్థానికంగా విధులు చేపట్టేటప్పుడు మనం నేర్పిన విద్యతో విద్యార్థులు అభివద్ధి చెందిన వారిని గుర్తించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. అనం తరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉపాధ్యాయులు పద్మనాభ రెడ్డి, శివరామ్, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని బేలుపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన హెచ్ఎం జనార్ధనరెడ్డి, ఉపాధ్యాయులు వాణి, పిఇటి మురద్షా, ఆర్ట్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులును పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యాయులు నంద కుమార్, తిరుమలేశ్, ధనంజయ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, వర్క్ టీచర్ అన్నపూర్ణ, సిఆర్‌పి రామచంద్ర పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల పరిధిలోని సూరయ్యపాళెం ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ సుద్దగుంట గ్రామా నికి బదిలీపై వెళ్లడంతో ఆ గ్రామస్తులు ఉపాధ్యాయుడు కిరణకుమార్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ ప్రముఖ నేతలు మాట్లాడుతూ విద్యకు ఆమడ దూరంలో ఉండే సూరయ్యపాళెం ఎస్టీకాలనీకి ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ విద్యాభివద్ధికి ఎంతో కషి చేసి చాలా మంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చి దిద్దారని కిరణ్ సేవలను ప్రశంసించారు. అనంతరం ఏపిటిఎఫ్ సంఘం నాయకుడు గోవిందయ్య మాట్లాడుతూ ఉపాధ్యా యుడిగా కిరణ్ కుమార్ అందించిన సేవలను సూరయ్యపాళ్యెం ఎస్టీకాలనీ వాసులు మరిచిపోరని తెలిపారు. అనంతరం గ్రామస్తులు బదిలీపై వెళ్లిన కిరణకుమార్‌ను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు హేమచంద్రారెడ్డి, ఆటుకారు చంద్రశేఖర్, నాగేంద్రవర్మ, రంజిత్ కుమార్, పురుషోత్తం, యూటీఎఫ్ నాయకులు వెంకటేష్, కానిస్రాజ్, యువరాజు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గంగవరం: మండల పరిధిలోని గండ్రాజుపల్లి-2 గ్రామ సచివాలయ పరిధిలో రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో, వ్యవసాయ కర్షక రైతు కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రైతు శ్రేయస్సే రైతు భరోసా కేంద్రాల' ఏర్పాటుకై ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న కషి చేశారు. రాష్ట్రంలో ఏ రైతు కన్నీరు కార్చకూడదని ముందస్తుగా సాగు పెట్టుబడి, సబ్సిడీ విత్తన పంపిణీ, పిచికారి ఎరువులు, డ్రిప్పులు, ట్రాక్టర్లు తదితర రైతుకు అవసరమగు వాటి పైనే ప్రత్యేక దష్టి పెట్టి, వాలంటీర్లు సచివాల ఉద్యోగులు ఆర్బికే సిబ్బంది రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తూ వారి సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలు, ఎప్పుడూ సబ్సిడీ బీమా వంటివి అందేలా చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంఈఓ-2 శివరత్నమ్మకు సన్మానం

శివరత్నమ్మను సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఇటీవల మండల విద్యాశాఖ అధికారి-2 గా పదోన్నతి పొందిన శివరత్నమ్మను పాఠశాల సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. అంకితభావంతో పనిచేయడం, విద్యార్థులకు విలువైన సూచనలను అందజేయడం చేసేవారని సహచర పాఠశాల సిబ్బందితో ఎంతో ఆత్మీయంగా ఉండే వారిని సిబ్బంది కొనియాడారు. అనంతరం ఆమెను దుశ్శాలువాతో వారు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజా, షఫీ, భానుమూర్తి, జ్యోతిర్మయి, షర్మిల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం

ప్రజాశక్తి-కార్వేటినగరం: సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడానికి వాలంటీర్లు కృషి చేశారని నియోజకవర్గ ప్రత్యేక అధికారి త్రిశూల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొల్లాగుంట, కష్టాపురం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలను సర్పంచ్‌లు దివ్య, భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్ రాజు, ఎంపీడీవో మోహనమురళి, డీటీ లక్ష్మీపతి, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపిటీసీ శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ మునికష్ణ, ధనశేఖర్ వర్మ పాల్గొన్నారు.

వి.కోట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని ఎంపీపీ యువరాజ్ తెలిపారు. మండల పరిధిలోని ఓగు, ఎస్ బండపల్లి సచివాలయ పరిధిలో తహశీల్దార్ చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ యువరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ఓబు సర్పంచ్ లలితా శివ కుమార్, ఎస్ కొండపల్లి సర్పంచ్ విష్ణు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజా సంక్షేమ పథకాలలో సరికొత్త చరిత్రకు నాంది అని ఎంపీపీ ఎన్ రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం పెద్దపంజాణి గ్రామ సచివాలయంలో సర్పంచ్ అఖిలా జాఫర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లోకేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, స్థానిక సర్పంచ్ అఖిల, ఎంపిటీసీ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు జాఫర్, ఈవోఆర్డీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చేందుకు గృహకల్ప

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సొంతింటి కల నెరవేర్చేందుకే గృహకల్ప కార్యక్రమమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలి వెంకటగిరిలో జిల్లాలో పట్టాల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ బెన్ రాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టి, ఇల్లు లేనివారికి అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ సిరీస్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, మాజీ సమితి ఉపాధ్యక్షులు పేట తులసి రామకష్ణారెడ్డి, సర్పంచ్ పేట దీప్తి రెడ్డి, వాణి ప్రియ, వీఆర్వో పళని తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక మద్యం స్వాధీనం

పోలీసులు స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా, అమ్మకం పైన చిత్తూరు జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు డీఎస్పి శ్రీనివాసమూర్తి నేతత్వంలో దాడులు నిర్వహించారు. ఈ కార్యచరణలో భాగంగా రాబడిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగిరెడ్డి, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి సిబ్బందితో కలసి శుక్రవారం చిత్తూరు మండలం, చెర్లోపల్లి గ్రామానికి సమీపములో తిరుపతి-బెంగుళూరు పాత బైపాస్ రోడ్డులో మురకంబట్టుకు పోవు దారిలో హయత్ జ్యూస్ ఫ్యాక్టరీకి సమీపంలో బెంగళూరు నుండి చిత్తూరు వైపుకు అనుమానాస్పదంగా వస్తున్న ఒక ఏపీ09బీఈ 8577 నంబర్ గల తవేరా కారును అదుపులో తీసుకొని తనిఖీ చేసి అందులో అక్రమంగా రవాణా చేస్తున్న 50 కేసుల కర్ణాటక మద్యంను గుర్తించి అందులో ఉన్న చిత్తూరు టౌన్ తేనెబండ హరిజనవాడకు చెందిన లేట్ సుబ్రహ్మణ్యం కుమారుడు తులసిరాం(28)ను అదుపులోకి తీసుకోగా, అతని అన్న జయశంకర్ తప్పించుకొని పారిపోయినట్టు, అంతటా పట్టుబడిన ముద్దాయిని విచారించగా సదరు వారు కర్ణాటక మద్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి మనరాష్ట్రానికి అక్రమంగా రవాణచేసి పెద్దఎత్తున డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. సదరు పారిపోయిన జయశంకర్ పై జిలాలో రెండు మద్యం అక్రమ రవాణ కేసులు ఉండి జైలుకు కుడా వెళ్లి వచ్చినట్లు తెలిసింది. ముద్దాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగిరెడ్డి, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్, ఐడి పార్టీ సిబ్బంది సుధాకర్, రాజ్ కుమార్, చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

టిడిపి నేతల నివాళులు

నివాళులు అర్పిస్తున్న పాచిగుంట మనోహర్ నాయుడు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని ముక్కళత్తూరు పంచాయతీ కండిగ గ్రామానికి చెందిన సుబ్బరాయులు నాయుడు గత నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి రేణిగుంటకు సమీపం, రైల్వేకోడూరు వెళ్ళే రోడ్‌లో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని శుక్రవారం తిరుపతి నుంచి స్వగ్రామానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పాచిగుంట మనోహర్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్‌లు సుబ్బరాయులు నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నేతలు వెంకటేష్, వై.వి.రాజేశ్వరి, శ్రీధర్ యాదవ్, కార్జాల అరుణ, దేవసుందరం, దీపక్ నాయుడు, మునిరాజులు యాదవ్, కోదండ రెడ్డి నివాళులర్పించారు.

అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలి

ooooooo సూచనలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని అర్హత కలిగిన యువతీ, యువకులను తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేయాలని తహశీల్దార్ మురళి కోరారు. శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీ నేతలు, బిఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి, యువకులను ఓటర్ నమోదు చేయాలని ఆదేశించారు. బిఎల్‌వోలు ప్రతి ఇల్లు పరిశీలించి నిజమైన ఓటర్లను నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప తహశీల్దార్ దిలీప్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లలిత మురుగేష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి రాజసింహ, వీఆర్వోలు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యం: టిడిపి

ప్రజాశక్తి-రామకుప్పం: సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు నాయుడుకి కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో, బూత్ కన్వీనర్లు ఇన్‌ఛార్జ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రధాన ఘట్టమైన ఓటరు నమోదు చేర్పులు మార్పులపై క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన ఓటర్లను తొలగిస్తే ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని తిరిగి చేర్పించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, నేతలు నతాపతి, రామ్మూర్తి, సుబ్రి, రామకష్ణప్ప, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, వెంకటాచలం, జయశంకర్, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

In The Court of The 10th Additional District Judge of Tirupati
O.S.No. 21/2021

1) Badri Lakshmi Priya
2) Badri Nagalakshmi ...Plaintiffs

V/s

P.Sreeramulu and Others ...Defendants

SUIT SUMMONS TO 5th DEFENDANT

D5) Mr. Ali Bhai, S/o not known to the plaintiff, residing at Old D.No. 10-1-16, New Door No. 1 & 2, Brahmana Street, Nagari, Chittoor District.

Please take Notice that the above Suit is posted to Dt. **03.08.2023** for your appearance in person or through your Advocate. Failing which the above Suit will be decided exparte.

(By order of the Court)

MATTA PURUSHOTHAM REDDY
Advocates for Plaintiff, Tirupati,